# పాపం సుబ్రావ్

సుమన్



మందమయిన మలయమారుతములు చల్లగా మేనుని పరామర్శించి పోతున్న సమయంలో దూరంగా ఎక్కడో సుదీర్ఘమైన నీలాకాశాన్ని చుంబిస్తున్న అనంత సాగరపు సరిహద్దులను నిశితంగా పరిశీలిస్తూ నిలుచున్నాడు సుబ్రావ్.

ఈక్వాలిటీ ఇన్ ఎవ్విరీథింగ్ అన్నట్టుగా, అటు సగం, ఇటు సగం దువ్విన మధ్య పాపిడి, ప్యాకెర్ గొట్టంలాంటి ఇరవై అంగుళాల ప్యాంటు, ఎరుపురంగుకి ఘుబ్బో ప్లాస్టిక్ సంచిలా కనిపించే షర్టూ, విలక్‌పక్క మనుషుల్లాంటి శరీరచ్ఛాయ — అమ్మమ్మగారినాటి పేరైన సుబ్రావ్ పేరు తలుచుకోగానే ప్రతీవ్యక్తి ఇలా అంచనా వేస్తాడు — చాలా పొరపాటు — ఆయ్ పాఠకులారా! మా సుబ్రావ్ని అంత తక్కువగా అంచనా వేస్తారా? — ఏదో వాళ్ళ అమ్మమ్మ పేరు సుబ్బమ్మ కనుక అని, అతనికి సుబ్రావ్ అని పేరు పెట్టినంత మాత్రాన ఇంత ఇదిగా అంచనా వేస్తారా, అతనిని గురించి. సుబ్రావ్‌కి కోపం వస్తే, మరి, మీ సంగతి తేల్చగలడు — మొన్నొకసారి అతనికి అలాగే కోపమొస్తే వాళ్ళ ఇంటిప్రక్క సందులో ఒక అప్రావ్‌ని ఎలా కొట్టాడని... కాని హాయ్ పాఠక మహాశయులారా! భయపడకండి!! అతనిని గురించి మీకు అమాయకంగా అలా అనుకుంటారని, అతనికి తెలుసుట — అందుకే — మిమ్మల్ని క్షమించేయమని అతనే స్వయంగా హామీ యిస్తున్నాడు

. నీట్‌గా వంపులు తిరిగిన క్రాఫ్.. దబ్బపండులాంటి పసిమిఛాయ...వండర్‌ఫుల్ సూట్... దరదరలాడే గంభీర కంఠం...అచ్చం ఒక్కమాటలో చెప్పాలంటే 'వారిస్' సినిమాలో జితేంద్రలా ఉండకపోతే, ఈ సుబ్రావ్ కథా రచయితని కొట్టినంత ఒట్టు — అయ్యయ్యో... సుబ్రావ్ చాలా పొగడబడ్డాడే — ఏమో అమ్మాయి పాఠకులారా! జితేంద్ర మీ హృదిలో రాజు కావచ్చు...కాని, అతనిలాంటి సుబ్రావ్‌ని మటుకు మీ హృదయంలో పెట్టుకున్నారా చూడండి మరి, సుబ్రావ్ హృదయేశ్వరి, శ్రీమతి సుశీలా సుబ్రావ్ మీమీద దావా వేయగలదు - జాగ్రత్త!

అరె చూడండి...సుబ్రావ్ ఆలోచనలని వ్రాయనీయకుండ, అనవసరంగా హక్కులోకి దింపేస్తున్నారు...లాభం లేదు అలా అయితే...అందుకనే అసలు కథలోకి వద్దాం...

సర్వసుఖాలు అనుభవిస్తూ జీవితాన్ని హాయిగా సవ్వీసుగా వెళ్ళబుచ్చుకు వస్తున్న సుబ్బారావ్ కోరిక ఒక్కటే—తన స్వహస్తాలతో, హల్వా తయారు చేసుకుని తినాలని!! అయ్! నవ్వకండి...మీకు కోరికలు లేవూ...? అలాగే అది, అతని ముద్దు కోరిక...ఆ కోరిక నెరవేరటం ఎంతసేపు అనుకోవచ్చు మీరు... కాని సుబ్బారావ్ విషయంలో అలా అనుకోవటం పొరపాటే... అతనికి ఒక చిక్కుంది...అతని భార్యా రత్నం, అనసూయ, సుమతీలకు చెల్లెలు. ...ఒకవేళ్టాని అతనికోరిక ఒప్పుకోదేమో ...ఆమెని ఎలా ఒప్పించాలా అన్నది సుబ్బారావ్‌కి నిజంగా ఒక సమస్యే.

రెండు, మూడురాత్రులు తీవ్రంగా ఆలోచించి... చించి...చించి..., ఒకానొక బుధవారం ప్రొద్దున ఆ చిన్నకోరిక (సుబ్బారావ్ విషయంలో పెద్దకోరికే అనుకోండి) కాస్తా ఆమె చెవిలో వడేసాడు .. అంతే...శ్రీమతి సుశీలాసుబ్బారావ్, అదేదో పౌరాణికం సినిమాలో సావిత్రిలా పోజు పెట్టేసి, 'ఛీ... ఎక్కడన్నా భర్తలు చేస్తారా ఆ పని' అంది...అంతే...ప్లాస్కు విరిచి బయటకు తీసిన ఐస్‌ఫ్రూట్‌లా నీరు కారిపోయాడు సుబ్బారావ్ ... సుబ్బారావ్‌కి బోల్డు కోపం వచ్చేసింది ... అందుకే అతను పెళ్లి చేసుకోవన్నాడు ... అంటే విన్నారా మాతా పితలు...గుమ్మడి, హేమలతల్లా నానా మొహమాటం పెట్టేసి తనకి సుశీలని తగిలించారు...పెళ్లి చేసుకోకపోతే, ఇంచక్కా తను 'హల్వా' తయారు చేసుకుని హాయిగా తినవచ్చు... ఇప్పుడు మరి ...సలు సుశీల తనని వంటింట్లోకి రానిస్తేగా...ఆ సమయంలో సుబ్బారావ్‌కి అతని తల్లిదండ్రుల మీద ఎంత కోపం వచ్చిందని...

ఆ రోజంతా సుబ్బారావ్ భార్యామణితో మాట్లాడలేదు .. హీరోయిన్ ...జారిపోతుంటే, జుట్టుపీక్కునే హీరోలా తెగ జుట్టు పీకేసుకున్నా... సుశీల, పలకరిస్తే కసిరి కొట్టేసాడు...అయినా అదేమి సరదాయో ఆమెకి అతను అలా బాధపడుతుంటే తెగ నవ్వులు పండించేది ... మీరు చెప్పండి ... ఇది ఆమెకు న్యాయమంటారా?

తరువాత రోజు న అనుకోకుండా సుబ్బారావ్ చెల్లెలు సుధ, ఆమె భర్త రఘు వచ్చారు ... మాటల ధోరణిలో సుధ, రఘు ఒకసారి ఏవో స్వీటు తయారు చేసాడని, అది ఎంతో బాగుందని గర్వంగా చెబుతోంది... సుబ్బారావ్ అసూయతో భగభగ లాడిపోయాడు. అదే అదనుకొని, సుశీల తననేమీ ముట్టుకో నివ్వదని ఫిర్యాదు చేసాడు సుధతో... సుధ తనని సమర్థిస్తుం దనుకున్నాడు ... 'పోనీలే అన్నయ్యా...అంత మంచి పెళ్లాం వారికి గాను సంతోషించక, ఇంకా బాధపడతా వెందుకు ... నేనుమట్టుకు అసలు ఆయనని చే మన్నానా... వద్దని వారిస్తే వింటేగా...ఇంకెప్పుడూ నేనుకూడ ఆయనను ఏమీ ముట్టుకోనివ్వను ..' అంటూ సుబ్బారావ్ ఫిర్యాదుని కొట్టిపడేసింది సుధ నిర్దాక్షిణ్యంగా ... అప్పుడు సుశీల, సుబ్బారావ్‌ని చూచి ఎంత గర్వంగా నవ్విందని ... సుబ్బారావ్‌కి రెండవసారి కూడ బోల్డు కోపం వచ్చేస్తే, చక చకా బయటకు వెళ్ళిపోయాడు ...

పాపం సుబ్బారావ్ !...

రెండవసారి ప్రయత్నంలో కూడ ఓడిపోయాడు.

సుబ్బారావ్ చెల్లెలు, బావగారు వెళ్లిపోయారు... మళ్ళీ కొన్నాళ్ళు అలక పాన్పుమీద శయనించారు సుబ్బారావ్ రు.



... అయితే ...ంద ... వెదిరించి చూసాడు ..

'...ఏమే సుశీ ... నేను ఒక్కసారి 'హల్వా' చేస్తే నీ సొమ్మేం పోయిందీ...?' అన్నాడు జాలిగొలిపే పోజ్ పెట్టి...

'మరి నేను పతివ్రతను కదా... పతివ్రతలు భర్తలను ఏ పనీ చేయనిస్తారేమిటి ?' అంది సుశీల ...

అంతే !

మూడవసారి కోపం వచ్చేసింది సుబ్బారావ్‌కి ...

'ఇదిగో. విన్నే...నీవు కనక నా కోరిక నెరవేర్చకపోతే, నేనసలు ఇవాళ రాత్రి వరకు ఇంటికి రాను...' అలా అనేసి భార్యామణి ఏమన్నా బెదురుతుందేమోనని చూసాడు...

సహీ అటువంటి దేమీలేదు ... నిబ్బరంగా జవాబిచ్చింది...

'...మీ బెదిరింపులు నాకు తెలియనివి కావు...'

అంతే!

'అహో' స్పీడు లాంటి, స్పీడుతో సుబ్బారావ్ బయిటకు వెళ్ళిపోయాడు. మధ్యాహ్నం, రాత్రి భోజనాలు హోటల్‌లో ముగించుకుని, సరిగ్గా రాత్రి తొమ్మిదింటికి ఇంటికి వచ్చాడు...

ఇంకేముంది !

ఇంటిముందు ... లో సీతలా ... సుశీల ..

'... చేసారా ...' సుబ్బారావ్ ...

... కన్నుల్లో ...

'... ఏమిరు ...' ...

... సుబ్బారావ్ ... లా ...

... ఇంటి ... చేస్తు ...

... వంటింట్లోకి వెళ్లి ... తినివేసాడు.

... దేవేసి ...

ఆ రాత్రి ఆమెను ప్రేమగా దగ్గరకు లాక్కుని, హృదయానికి హత్తుకున్నాడు ...గాఢమైన కౌగిలిలో కరిగిపోతూ నిద్రాదేవి ఒడిలోకి జారిపోయారిరువురూ ...

సుశీలమీద ప్రేమ, జాలి రెండు రోజులవరకు అతనికి మళ్లీ ఏ ఆలోచనా రానీయ లేదు...మూడవరోజు రాగానే అతని కోరిక మళ్లీ చిగురించింది.

ఆ వేళ ఆదివారం...

ఏమయినా సరే ఆ రోజున తన కోరిక నెరవేర్చుకోవాలన్న అభిప్రాయం సుబ్రావ్‌లో బలపడింది. ఆమెను ఎన్నో విధాల వేడుకున్నాడు ... చివరికి ఒక్క షరతు మీద సుశీల ఒప్పుకుంది.

'సరే ... మీకు పర్మిషన్ గ్రాంట్ చేశాను...కాని ఒక కండిషన్...ఎటువంటి పరిస్థితులలో కూడ నేను కలుగజేసికోను' అనేసి పరుపుమీదకు పోయి పడుకుంది.

అంతే !

శ్రీ సుబ్రావ్ ఎగిరి గంతేసాడు...

అతనికి ఆమె కలుగజేసికోదు అన్న తలంపే లేదు..

ఒక్కటే ధ్యేయం !

ఒక్కటే ధ్యాస !!

'హల్వా' స్వహస్తాలతో చేసుకుని తినాలి...!

కావలసిన సామగ్రి అంతా సిద్ధం

# పాపం సుబ్రావ్

చేసాడు ..

అప్పుడే ఒక చిక్కు అశనిపాతంలా వచ్చి పడింది...సామగ్రి అంతా కూర్చుకున్నాడు గాని, తీరా సమయం వచ్చేసరికి ప్రొసీజర్ తెలియలేదు...ఏమి చేయటానికి పాలుపోలేదు...చివరికి ధైర్యంచేసి...

'సుశీ ... ఎలా చెయ్యాలో కొంచెం చెబుదూ...' అన్నాడు.

సుశీల దొంగనిద్ర నటిస్తోంది భర్తకు గుణపాఠం నేర్పాలనే ఉద్దేశ్యంతో...

'ఇదిగో సుశీ...ప్లీజ్ ..ఇంక నిన్నేమీ అడగనుగా...ప్రొసీజర్ కొంచెం చెప్పవా' అన్నాడు బతిమాలుతున్న ధోరణిలో...

కిమన్నాస్తి...సుశీల రాబోయే నవ్వును బిగపట్టుకుని అలాగే పడుకుంది.

సుబ్రావ్‌కి నాలుగవసారి కోపం వచ్చేసింది...

'ఛ ..ఒక ఆడదాన్ని బ్రతిమాలటమా' అనుకున్నాడు...

అంతే !

గిన్నెలో నీళ్లు పోసి అందులో పిండి పోసేసి గరిటతో కలియ త్రిప్పటం మొదలు పెట్టాడు...త్రిప్పి త్రిప్పి అలసిపోయాక గిన్నె దింపబోయి కెవ్వుమన్నాడు...



సుశీల ఒక కన్ను తెరిచి దొంగచూపులు చూసింది...

ఎర్రగా కాలిపోయిన చేతిని ఊదుకుంటున్నాడు...

పెదాలమధ్య నవ్వును బిగపట్టి యథాస్థానంలో పడుకుంది...

ఇక సుబ్రావ్ పరిస్థితి వర్ణనాతీతం...

ఎందుకొచ్చిన పాపమిది...అందుకే అన్నారు తెలియని పనుల జోలికి పోవద్దని...సుశీల మాట వినకుండా రంగంలోకి దిగి లేత తమలపాకులాంటి చేతిని కాల్చుకున్నాడు...హాయిగా భార్య మాట వినక ఎందుకొచ్చిన యాతన యిది ... సుబ్రావ్‌లో పశ్చాత్తాపం మొదలయింది... ఒక్కసారిగ చేతిని విదిల్చికొట్టి సుశీల మంచం దగ్గరకు వచ్చాడు.

'సుశీ...నీమాట వినకుండా ఈ పాకు పనిలోకి దిగాను...నన్ను మన్నించవా... ప్లీజ్.. ఆ పనేదో నువ్వే చూడు...' అన్నాడు ప్రాధేయపూర్వకంగా...

అతను ప్రాధేయపూర్వకంగా అలా అడుగుతుంటే సుశీలకు ఎంతో ముచ్చటగా ఉంది...అతనిని ఇంకా ఏడిపించాలనిపించింది...మరి కాస్త ముడుచుపెట్టుకుని పడుకుంది...

సుబ్రావ్‌కి ఐదవసారికూడా కోపం వచ్చేసింది సుశీలమీద...అయినా అవసరం తనిది కదా...అందుకని సాధ్యమైనంత



అమినయంగా అడిగాడు.

'సుశీ నేను ఇలా బాధపడటం నీకు ఇష్టమా ...ప్లీజ్ ... వచ్చి ఊబిలోంచి రక్షించవూ...'

సుశీల మదిలో భర్త మాటలను వింటూ హాయిగా నవ్వుకుంటూంది ... స్టౌమీద పిండి మాడిపోతోంది...

పాపం సుబ్రావ్...తన హృదయమే మాడిపోతోంది అనుకున్నాడు.నిస్సహాయంగా చూచాడు...బుర్ర గోక్కున్నాడు...నిస్సహాయతలో వెర్రికోపం వస్తుందంటారు... అదే జరిగింది సుబ్రావ్ విషయంలో...

'హాఁ మొద్దూ...నిన్నే...' దాదాపు అరిచాడు సుబ్రావ్...రెండో ప్రక్కనించి సమాధానం లేదు ...

'ఎలా నిద్రపోతూందో కుంభకర్ణుడి చెల్లెలిలా ... మళ్లీ పతివ్రతని కబుర్లు చెబుతుంది ... ప్రాతివ్రత్యం అంటే ఇదే కాబోలు...పైగా మశీంట సుశీల... పేరు మటుకు గొప్పగా సుశీల ... చేతలు విరుద్ధం...పోపీతే బోడి నీ లెక్కేమిటి... నేనామాత్రం చేసుకోలేనా...' అతనిలోని పౌరుషం తల ఎత్తింది...

అంతే !

విసురుగా వెళ్లి మాడిపోయిన పిండిలో నేతిధార పోసేసి, కలయత్రిప్పేసి ముద్ద కింద తయారు చేసాడు.

మరుక్షణంలోనే తన స్వహస్తాలతో చేసిన ఆ 'హల్వా'ను నోట్లో పెట్టుకున్నాడు ...

# పాపం సుబ్రావ్

చేదు...చేదు ... కడుపులో త్రిప్పేసినట్లయింది ...

అయినా భార్యముందు ఓటమిని అంగీకరించలేక లొట్టలు వేసుకుంటూ తినటం ప్రారంభించాడు ... ఈ లోపున సుశీల ఒంటికన్నుతో, అంబాజీపేట ఆముదం త్రాగినట్లున్న అతని మొహాన్ని చూసి నవ్వుకోవటం అతనికి తెలియనే తెలియదు ...

'ఒరే వెంకన్నా ... ఇలారా...' నౌకరుని కేకవేసాడు సుబ్రావ్ ... పరిగెట్టుకొచ్చాడు వెంకన్న.

'ఒరేయ్... ఇది నేను తయారుచేసిన హల్వా ... కావలసినంత తిను చాలా బాగుంది...' భార్యకు వినపడేలా 'చాలా బాగుంది' అన్న అక్షరాలను వత్తి పలికాడు...

'హల్వా' అనబడే ఆ పదార్థాన్ని నోట్లో పెట్టుకున్న వెంకన్న ముఖం జ్వరంపడ్డ పేషెంట్ ముఖంలా తయారయింది. అది గ్రహించిన సుబ్రావ్ ఒక్క అంగంలో వెళ్లి అతని చేతిలో అర్ధరూపాయి పెట్టి చెవులో ఏదో గుసగుసలాడు. మరుక్షణంలో... 'అయ్యగారూ... ఎప్పుడు నేర్చారో గాని 'హల్వా' శానా బాగొందండి... ఇటువంటి 'హల్వా' నే నెప్పుడూ తినలేదంటే నమ్మరేమో... అమ్మగారుకూడ ఇలా చేయలేరని ఖరం




టీగా సెబుతున్నా...' గడగడా ఓ పెద్ద రికార్డులా వాగేసి వెళ్ళిపోయాడు వెంకన్న.

ఇదంతా సుశీల తాలూకు ఒంటికన్ను (క్షమించాలి...ఒంటికన్ను అంటే, సుశీల ఒకకన్ను మూసుకుని దొంగచూపులు చూస్తోందని పాఠకులకు విదితమే) గమనించిన సంగతి సుబ్రావ్‌కి తెలియదు. పాపం, పిచ్చి సుబ్రావ్!...

హల్వా ఎలా ఉన్నా, వెంకన్న మాటలు విని తప్పక ఉడుక్కోక మానదని ఊరికే తెగ సంతోషపడి పోతున్నాడు, ఒక ప్రక్క మామూలుగా ఆముదం త్రాగిన ఫోజ్ కంటిన్యూ చేస్తూనే... ఇదంతా గమనిస్తున్న సుశీలకు నిజంగా చాలా... ఎంతో విలువ కట్టలేని జాలి కలిగింది... ఒక్క ఉదుటున లేచి, భర్త చేతిలోని 'హల్వా' అనే ఆ పదార్థాన్ని లాగి ప్రక్కన పెట్టింది...

'మీ బాధంతా గమనించాను...వెంకన్నకి అలా అర్ధరూపాయి యిచ్చి అబద్ధాలు చెప్పించే బదులు, అసలు ఇటువంటి పాడు ఆలోచన రాకుండా చేసుకుంటే ఎంత బాగుండేది...నన్ను వండిపెట్టమని అడుగుతే నేనే వండిపెడుదునుగా హాయిగా' అనేసి గబగబా క్రొత్త సరంజామా స్టౌకి ఎదురుగా సమకూర్చింది...

పాపం సుబ్రావ్!...

తనకోరిక సవ్యంగా నెరవేరకపోయినా భార్య తనని గమనించిందన్న బాధ అధికమయింది సుబ్రావ్‌కి. భార్యముందు ఓటమిని అంగీకరించలేక, పతాక సన్నివేశంలో హీరోలా బయటకు పరిగెత్తాడు. వెనుతిరిగి చూడకుండా...—

(వెనుతిరిగి చూస్తే ఏమవుతుందో తనికి తెలుసు. హేమమాలిని నవ్వులాంటి ఆమె నవ్వులో ఏదో తెలియని నిగూఢపు శక్తి అతనిని కట్టివేసి ఆమెముందు ఓటమి చెందిన వ్యక్తిగా నిలబెడుతుందని సుశీలతో ఇన్నాళ్ళ సాహచర్యంలో అతడు తెలుసుకున్న సత్యం) భర్త అమాయకతకు ముసిముసిగా నవ్వుతూ చూచింది వెళ్ళిపోతున్న సుబ్రావ్‌ని, హల్వా తయారు చేయటాని కుపక్రమించిన శ్రీమతి సుశీలా సుబ్రావ్...'పాపం పిచ్చిసుబ్రావ్' అన్నట్లున్నాయా చూపులు. ●